ప్రజాశక్తి
మంగళవారం 1 అక్టోబరు 2024
5
శ్రీకాకుళం

వ్యవసాయశాఖ జెడిగా త్రినాథస్వామి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు (డిఎఒ)గా కె.త్రినాథస్వామికి పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం సోమవారం జిఒ నంబరు 605 విడుదల చేసింది. ఇప్పటివరకు వ్యవసాయశాఖ జెడిగా పనిచేసిన కె.శ్రీధర్ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం జిల్లాలో ఆత్మ పీడీగా పనిచేస్తున్న త్రినాథస్వామికి ఆ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.

కాంట్రాక్టు, ఆప్కాస్ కార్మికులకు...

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- 'డిమాండ్స్ డే'లో సిఐటియు డిమాండ్
- కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం

కాంట్రాక్టు, ఆప్కాస్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. డిమాండ్స్ డేను పురస్కరించుకుని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, పర్మినెంటేతర కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లతో సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు ఆర్అండ్‌బి కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వడం లేదని, కాంట్రాక్టరు చెల్లించాల్సిన పిఎఫ్ వాటాను కార్మికుల వేతనాల నుంచే మినహాయిస్తున్నారని తెలిపారు. విపరీతంగా పనిభారం పెంచారని చెప్పారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి హైర్ బస్ డ్రైవర్లను డిఎం, డిఎల్‌పి అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని, ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. ఆమదాలవలస, రాగోలు ఎన్.జి రంగా వ్యవసాయ పరిశోధన స్థానంలో పనిచేస్తున్న కార్మికులు ఎండనక, వాననక పనిచేస్తున్నా రోజుకు రూ.300కు మించి వేతనం ఇవ్వడం లేదని, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయడం లేదని చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలని కోరితే అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపిబిఎస్ఎల్ హమాలీలకు ఎగుమతి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగ, కార్మికులకు రిటైర్మెంట్ వయసు 62 ఏళ్ల వరకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులంటే ఎక్కువ కష్టం చేసి తక్కువ జీతం పొందే వారని, ఎండా, వాన అనక కష్టపడి పనిచేసినా అతి తక్కువ జీతం ఇస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయడం రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యాలదే బాధ్యత అని స్పష్టం చేశారు.

ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఆప్కాస్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 2008 నుంచి అమలైన మినిమం టైమ్ స్కేల్‌కు తిలోదకాలు ఇస్తూ గతంలోనే తెలుగుదేశం ప్రభుత్వం జిఒ నంబరు 151 విడుదల చేసిందని విమర్శించారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నా విద్య, వైద్యం, రవాణా ఖర్చులు భారంగా మారినా వాటికనుగుణంగా వేతనాలు పెంచడం లేదన్నారు. వచ్చే జీతం కనీస అవసరాలు కూడా తీరడం లేదన్నారు. నిజ వేతనాలు పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత స్వభావం కలిగిన పనుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాంటి పనుల్లో పర్మినెంట్ కార్మికులే ఉండాలని చట్టం చెప్తోందని తెలిపారు. చట్టప్రకారం ఇవ్వాల్సిన బెనిఫిట్లు, హక్కులన్నీ తప్పక అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లాపరిషత్‌లో నిర్వహించిన 'మీకోసం'లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, ఎపిఎస్ ఆర్‌టిసి హైర్ బస్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎస్.రాధాకృష్ణ, అజయ్, జి.ఎస్ రావు, రిమ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.రవి, జి.కృష్ణవేణి, ఎ.సావిత్రి, టి.కుమారి, ఎం.దమయంతి, ఎన్.జి రంగా వ్యవసాయ పరిశోధనా స్థానం వర్కర్స్ యూనియన్ నాయకులు ఎ.యుగంధర్, కె.గణపతి, ఎన్.సీతాలక్ష్మి, ఎమ్.సునీత తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

3 నుంచి టెట్ పరీక్ష

- ఆన్‌లైన్ ద్వారా నిర్వహణ
- ఆరు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

టెట్ పరీక్షను ఈనెల మూడో తేదీ నుంచి 21 వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి)ను ఆరు పరీక్షా కేంద్రాల్లో రెండు పూటలూ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎచ్చెర్లలో శ్రీ వెంకటేశ్వర, శివానీ ఇంజినీరింగ్ కళాశాలలు, నరసన్నపేటలో గొట్టిపల్లి వద్ద కోర్ టెక్నాలజీ కళాశాల, బరంపురంలో అయాన్ డిజిటల్ జోన్ కాలికట్ కళాశాల, చాండీపథర్ ఎస్ఎంఐటి డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాల, బృందాబన్ బిహార్ అంకుష్‌పూర్ ఎస్ఎంఐటి కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్ నిరంతరాయంగా ఉండాలని స్పష్టం చేశారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. పరీక్షల సమయాలకు అనుగుణంగా అభ్యర్థులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్యారోగ్యశాఖ ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలన్నారు. ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం 9703148269, 7989139860, 9494094904, 9177975250 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

డిఎస్‌ఒగా సూర్యప్రకాశరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లా పౌర సరఫరాల అధికారిగా జి.సూర్యప్రకాశరావు బాధ్యతలు చేపట్టారు. విశాఖపట్నం డిఎస్‌ఒగా పనిచేసిన ఆయన బదిలీపై జిల్లాకు వచ్చారు. నూతన డిఎస్‌ఒగా బాధ్యతలు చేపట్టిన సూర్యప్రకాశరావును ఎండియు ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు రౌతు సూర్యనారాయణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 9,260 మంది ఆపరేటర్లు ఒకరోజు వేతనాన్ని సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేయాలని యూనియన్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి జిల్లా యూనియన్ తరుపున సమ్మతం తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ఎండియు ఆపరేటర్లు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నవంబరు 6 వరకు ఉపాధ్యాయ ఓటర్ల నమోదు

విశాఖ కలెక్టర్ ఎం.ఎన్ హరేందిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖపట్నం

మాట్లాడుతున్న విశాఖ కలెక్టర్ హరేందిర ప్రసాద్

ఉత్తరాంధ్ర ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో అర్హులైన ఉపాధ్యాయులందరూ ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని విశాఖపట్నం కలెక్టర్ ఎం.ఎన్ హరేందిర ప్రసాద్ సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి సెప్టెంబర్ 30వ తేదీన నోటిఫికేషన్ వెలువడిందని, అదే రోజు నుంచి ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. నవంబరు ఆరో తేదీ వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. నవంబరు 23న ఇందుకు సంబంధించి డ్రాఫ్ట్ పబ్లిష్ అవుతుందని, 23 నుంచి డిసెంబరు తొమ్మిదో తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు చెప్పారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వచ్చే ఏడాది మార్చి 29వ తేదీకి ప్రస్తుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గడువు ముగుస్తుందని, ఈ నేపథ్యంలో సంబంధిత ఓటర్ల జాబితా రూపకల్పనపై అధికారులు దృష్టిసారించాలని సూచించారు. ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో 34 ఇఆర్‌ఒలు, 187 మంది ఇఆర్‌ఒలను నియమించామని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఇఆర్‌ఒగా విశాఖపట్నం రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ వ్యవహరిస్తారని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు ఆయా జిల్లాల పరిధిలో నియమించిన అధికారుల వద్ద గానీ http://www.ceoandhra.nic.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో గానీ ఫారం-19 సమర్పించవచ్చని చెప్పారు.

ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులూ అర్హులే

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదుకు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు సెకండరీ స్థాయికి (ఆరో తరగతికి పైబడి) మించిన పాఠశాలలు, కళాశాలలు, యూనివర్శిటీల్లో పనిచేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా అర్హులేనని స్పష్టం చేశారు. పార్ట్ టైమ్ విధానంలో పనిచేసే వారు అర్హులు కారని తెలిపారు. ఓటు నమోదులో భాగంగా స్వీయ ధ్రువీకరణ పత్రంతో పాటు సంబంధిత సంస్థ హెచ్‌ఒడి నుంచి సర్టిఫికేట్ తీసుకొని సమర్పించాలన్నారు. ప్రయివేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వీటితోపాటు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కౌంటర్ సైన్ చేసిన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కళాశాల స్థాయిల్లో పనిచేసే వారు సంబంధిత ఆర్‌జెడిల కౌంటర్ సైన్‌తో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందన్నారు. యూనివర్శిటీ స్థాయిలో పనిచేసేవారు విసి నియమించిన అర్హత గల అధికారుల నుంచి కౌంటర్ సైన్ తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. గత ఆరేళ్లలో సెకండరీ స్థాయికి మించిన ఏ విద్యాసంస్థలో అయినా మూడేళ్లకు తగ్గకుండా పనిచేసిన ఉపాధ్యాయులు అర్హులన్నారు. వారంతా నవంబరు ఆరో తేదీ లోగా ఫారం-19 సమర్పించటం ద్వారా ఓటరుగా నమోదు కావాలని సూచించారు. గతంలో ఓటు ఉన్న వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని, పాత ఓటు చెల్లుబాటు కాదని స్పష్టం చేశారు. సమావేశంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్‌డిఒలు, ప్రత్యేక ఉప కలెక్టర్లు, తహశీల్దార్లు, ఎలక్షన్ డిటిలు, ఎలక్షన్ సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అచ్చెన్నాయుడు

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళిలో కొత్తమ్మతల్లి ఉత్సవాల నేపథ్యంలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ముఖ్యమన్నారు. క్రీడలు యువతలో మరింత ఉత్సాహాన్ని పెంపొందిస్తాయన్నారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం రెండు టీమ్‌లకు టాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభించి తిలకించారు. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 21 జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపిపి టి.రామకృష్ణ, వి.విజయలక్ష్మి, టెక్కలి సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ సత్యనారాయణ, కొత్తమ్మతల్లి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ బోయిన గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఓటర్ల జాబితా రూపకల్పనకు అధికారులకు రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు కోరారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణ ఓటర్ల జాబితా రూపకల్పనపై షెడ్యూల్ ప్రకారం అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు. బిఎల్‌ఒలతో బిఎల్ఎలు సమన్వయం చేసుకొని పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా పార్టీల ప్రతినిధులు గ్రామస్థాయిలో నూతన ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మార్పు అంశాలపై పలు సందేహాలను డిఆర్‌ఒ దృష్టికి తీసుకురాగా, అందుకు ఆయన స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు పి.ఎం.జె బాబు, వైసిపి నాయకులు రౌతు శంకరరావు, బిజెపి నాయకులు సురేష్ సింగ్, కాంగ్రెస్ నాయకులు కె.ఎల్.ఎస్ కుమారి, సిపిఎం నాయకులు ఆర్.ప్రకాశరావు, పలువురు తహశీల్దార్లు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు, సి-సెక్షన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇవిఎం గోదాముల తనిఖీ

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్‌లోని ఇవిఎం గోదాములను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం తనిఖీ చేశారు. గోదాములకు వేసిన సీళ్లను పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సిబ్బందితో తెరిపించి పరిశీలించారు. అనంతరం వాటికి తిరిగి సీళ్లు వేయించారు.

బంగారం దొంగలు దొరికారు

- గార, లావేరులో నిందితుల పట్టివేత
- సొత్తు రికవరీ : ఎస్‌పి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

గార, లావేరు ప్రాంతాల్లో చోరీకి పాల్పడిన ఇద్దరు దొంగలను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి నుంచి బంగారం, నగదును రికవరీ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్‌పి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి వెల్లడించారు. గార మండలం జోగిపంతులపేటలో నివాసముంటున్న పిట్టా రమణ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈనెల 29న గుర్తు తెలియని దొంగలు పడి ఇంట్లోని పావుతులం పరిమాణం గల మూడు బంగారం ముక్కలు, పావుతులం చెవి దిద్దులు, మొత్తం తులం బంగారం చోరీకి గురైనట్లు బాధితుడు గార పోలీస్‌స్టేషన్‌లో అదే రోజు సాయంత్రం ఆరు గంటలకు ఫిర్యాదు చేశాడు. దీనిపై శ్రీకాకుళం రూరల్ సిఐ, సిసిఎస్ ప్రత్యేక బృందంగా ఏర్పడి గార మండలం బూరవల్లి కూడలి వద్ద మాటు వేశారు. గార వైపు నుంచి వస్తున్న ఆటో నుంచి శ్రీకాకుళం మండలం అలికాం కాలనీకి చెందిన నాగరాజు పోలీసు సిబ్బందిని చూసి తడబడుతూ పారిపోయేందుకు ప్రయత్నించాడు. అనుమానంతో పోలీసులు అతన్ని పట్టుకుని ప్రశ్నించారు. చింతాడ, బుడుమూరు, నేరేడు సంతల్లో పశువులను అమ్మి వచ్చిన కమీషన్‌తో జీవనం సాగిస్తున్నట్లు వివరించాడు. వ్యాపారం సరిగా లేక చెడు వ్యసనాలకు బానిసై అప్పులు చేసి వాటిని తీర్చలేక దొంగతనాలు చేస్తున్నట్లు చెప్పాడు. జోగిపంతులపేటలో ఎవరూ లేని ఇంట్లో ఉదయం 11 గంటల సమయంలో తాళాలు విరగొట్టి ఇంట్లోని బంగారం దొంగిలించినట్లు అంగీకరించాడు. గ్రామ శివారులోని ఓ తోటలో చీకటి పడేంత వరకు ఉండి ఇంటికి వెళ్తుండగా పట్టుబడ్డానని చెప్పాడు. గతేడాది నవంబరు 25న లింగాలవలసలో తులం ముప్పావు, దువ్వుపేటలో డిసెంబర్ 27న నాలుగున్నర తులాలు దొంతతనానికి పాల్పడినట్లు చెప్పాడు. అందులో తులంపావు బంగారాన్ని ఎపిజివిబి అలికాం బ్రాంచిలో కుదవ పెట్టి డబ్బులు వాడుకున్నట్లు వివరించాడు. నిందితుడి ఇంటికి వెళ్లి దొంగిలించిన 85 గ్రాముల బంగారం, కేజీ వెండి వస్తువులను రికవరీ చేశారు.

లావేరు మండలం బెజ్జిపురానికి చెందిన తాళాబత్తుల సూరిబాబు మే 27న తన కుటుంబంతో కలిసి ఎస్.కోట వెళ్లి 29న ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు తీసి ఉన్నాయి. బీరువా తెరిచి చూడగా అందులో పదహారున్నర తులాల బంగారం వస్తువులు, రూ.17వేల నగదు చోరీకి గురైనట్లు లావేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జెఆర్ పురం సిఐ ఎం.అవతారం ఆధ్వర్యాన పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ చేపట్టారు. బాధితుడు సూరిబాబు ఇంటి సమీపంలో వడ్రంగి పనిచేస్తున్న జవ్వాది ప్రసాద్‌పై పోలీసు నిఘా పెట్టారు. సూరిబాబు ఇంటి వద్ద సేకరించిన వేలిముద్రలు, ప్రసాద్ వేలిముద్రలతో సరిపోలడంతో నిందితుడిని పోలీసులు విచారించారు. చెడు వ్యసనాలకు లోనై అప్పులు చేశానని, అప్పు ఇచ్చిన వాళ్ల ఒత్తిడి చేస్తుండడంతో సూరిబాబు ఇంట్లో బంగారం దొంగిలించినట్లు అంగీకరించాడు.

పోలీసులను అభినందించిన ఎస్‌పి

గార, లావేరులో దొంగతనం కేసులను ఛేదించిన శ్రీకాకుళం డిఎస్‌పి సిహెచ్.వివేకానంద పర్యవేక్షణలో పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్‌పి మహేశ్వరరెడ్డి అభినందించారు. శ్రీకాకుళం రూరల్, జెఆర్‌పురం సిఐలు పైడిపునాయుడు, ఎం.అవతారం, లావేరు, గార ఎస్ఐలు లక్ష్మణరావు, జనార్ధనరావు, క్లూస్ టీమ్ ఎస్ఐ భరత్, హెడ్ కానిస్టేబుల్స్ కిరణ్‌సింగ్, ఎం.విజయానంద్, కానిస్టేబుళ్లు కె.లక్ష్మణరావు, జగదీష్, బాలకృష్ణను ప్రశంసించారు.

వివరాలను వెల్లడిస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

కొత్తమ్మతల్లి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

ఈనెల ఒకటి నుంచి మూడో తేదీ వరకు నిర్వహించనున్న కొత్తమ్మతల్లి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి తెలిపారు. బందోబస్తు విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి స్థానిక కళ్యాణ మండపంలో సోమవారం దిశానిర్దేశం చేశారు. దర్శనానికి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. వృద్ధులు, వికలాంగులు నడవలేని వారికి ప్రత్యేకంగా దర్శనానికి అవకాశం కల్పించాలన్నారు. అవసరమైతే ప్రత్యేక వాహనాల ద్వారా దర్శనానికి తీసుకెళ్లాలని సూచించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేసి, ఎటువంటి తోపులాటకు ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. యాత్రికులతో పోలీసులు మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పార్కింగ్ యాత్రికులు తమ వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాలను కంట్రోల్‌రూమ్‌తో అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ఇతర శాఖల సమన్వయంతో ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి పి.శ్రీనివాసరావు, డిఎస్‌పి బి.రాజశేఖర్, సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

ఉత్సవాలకు కోటబొమ్మాళి ముస్తాబు

కొత్తమ్మతల్లి ఉత్సవాలకు కోటబొమ్మాళి ముస్తాబైంది. కోటబొమ్మాళి పెద్ద చెరువు నుంచి కొత్తపేట కూడలి వరకు విద్యుత్ అలంకరణలు, కటౌట్లు, అనేక విగ్రహాలు, పిల్లలు, పెద్దలను అలరించే ఎగ్జిబిషన్‌ను ఘనంగా ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో ఉండే చిన్నారులకు పాలు, తాగునీరు ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఆలయ ఇఒ వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు.

ఉత్సవాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు

ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలి

- 'మీకోసం'లో బేవరేజెస్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వినతి
- అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ప్రభుత్వం తీసుకొచ్చిన రిటైల్ మద్యం విధానంతో తాము ఉద్యోగాలు కోల్పోతున్నామని, అందుకు ప్రత్యామ్నాయంగా పలు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కె.ధర్మారావు, ప్రధాన కార్యదర్శి శ్రీను డిమాండ్ చేశారు. జిల్లాపరిషత్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వ్యవస్థ (మీకోసం)లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఇతర అధికారులతో కలిసి సోమవారం స్వీకరించిన వినతుల కార్యక్రమంలో వారు వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో తాము సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్లుగా అవుట్‌సోర్సింగ్ పద్ధతిపై పనిచేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం విధానంతో తామంతా ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నపళంగా తమను ఉద్యోగాల నుంచి తీసేస్తే కుటుంబాలను ఎలా పోషించుకుంటామని ప్రశ్నించారు. గతంలో ఎక్సైజ్‌శాఖ ఇచ్చిన ఉద్యోగ నియామక జిఒ ప్రకారం తమకు పలు ప్రభుత్వ శాఖల్లో విద్యార్హతలను బట్టి ఉద్యోగాలు ఇవ్వాలని వారు కోరారు.

రేషన్‌కార్డుల సర్దుబాటుతో నష్టం

రేషన్ డిపోల్లో కార్డుల సర్దుబాటుతో తాము నష్టపోతామని జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కార్డులను విడదీసి కొత్త డిపోలు సృష్టించడం వల్ల తమకు కమీషన్ల ద్వారా వచ్చే ఆదాయం తగ్గి నిర్వహణ కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందించిన వారిలో డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, బి.రవికుమార్, షణ్ముఖరావు, చిట్టి రమణ తదితరులున్నారు.

జెడ్‌పి బయట నినాదాలు చేస్తున్న బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్టు ఉద్యోగులు

రస్తా భూమిని ఆక్రమించుకుంటున్నారు

పొందూరులోని పార్వతీనగర్ కాలనీ పరిధిలోని 122, 123 సర్వే నంబర్లలోని రస్తా భూములను ఆక్రమించుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని కాలనీవాసులు, రైతులు, స్థానికులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. చాలా ఏళ్లుగా ఆ మార్గంలో తాము రాకపోకలు సాగిస్తున్నామని, అదే మార్గాన్ని శ్మశానవాటికకు వెళ్లేందుకూ వినియోగిస్తున్నామని వివరించారు. రెవెన్యూ ఎస్ఎల్ఆర్, 22ఎలో కూడా ఆ ప్రాంతం రస్తాగానే పేర్కొన్నారని చెప్పారు. రస్తా మార్గంపై విచారణ చేసి స్థానికుల అవసరాలకు వినియోగించాలని, అక్కడ రోడ్డు వేయాలని కోరారు.

కమ్యూనిటీ స్థలాన్ని పశువుల శాలగా వాడుకుంటున్నారు

హిరమండలం తహశీల్దార్ కార్యాలయం దగ్గర కమ్యూనిటీ హాల్‌కు కేటాయించిన స్థలాన్ని పంతుల సింహాచలం ఆక్రమించుకున్నారని గ్రామానికి చెందిన వై.ప్రసాదరావు ఫిర్యాదు చేశారు. స్థలాన్ని ఆక్రమించుకుని పశువుల శాలగా వాడుతున్నారని చెప్పారు. స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ నిధులతో కమ్యూనిటీహాల్ నిర్మించాలని కోరారు. తనకున్న 98 సెంట్ల భూమిలో నీలగిరి సాగు చేస్తున్నానని, పట్టాదారు పాసుపుస్తకం, 1బి అడంగల్ ఇప్పించాలంటూ గార మండలం రామచంద్రపురానికి చెందిన ఇనపుకుర్తి సూర్యనారాయణ వినతిపత్రం అందించారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

'మీకోసం'కు 168 అర్జీలు

'మీకోసం'కు పలురకాల సమస్యలపై మొత్తం 168 అర్జీలు వచ్చాయి. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇచ్చే వినతులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపాలన్నారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌ఒ అప్పారావు, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్ వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE Xth JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT:: HYDERABAD
CRL.M.P.No. 1507 OF 2024
IN
STC.N.I. 2492 OF 2022

BETWEEN:
M/s.Genome Agritech Private Limited
...Petitioner/Complainant
AND
M/s. Hasina Traders and another
...Respondent/Accused No.1 & 2

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF A PERSON ACCUSED U/s.82 of Cr PC

Whereas the complaint has been made before Xth Judicial Magistrate of First Class. At: Hyderabad that (1.M/s.Hasina Traders, D.No. 6-111/1, Madhava Bazar, Market Road, Rajam, Srikaku)lam, Andhra Pradesh-532127, Rep.by its Proprietor Sri Bhuri Saheb Shaik and (2). Sri Bhuri Saheb Shaik S/o Chandharam Jani Shaik, Proprietor of M/s.Hasina Traders, R/o.6-55, Madala, Guntur, Andhra Pradesh-522403, has committed the offence of U/s.138 of NI Act, punishable under the said section and it has been returned to a warrant of arrest thereupon issued that the said Sri. Bhuri Saheb Shaik, cannot be found and whereas it has been shown to the satisfaction of the court that the said Sri. Bhuri Saheb Shaik, as absconded (or is concealing himself to avoid the execution of the said Warrant).

Proclamation is hereby made that the above said respondent/absconding accused i.e. Sri.Bhuri Saheb Shaik, is required to appear at 10.30 A.M., **before the Hon'ble Xth Judicial Magistrate of First Class, At:Manoranjan Complex, Hyderabad** to answer the said complaint on the **4th day of November, 2024.**

//By order of the Court//
Sd/
Xth J.M.F.C
At: Hyderababd

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పి

అర్జీలు త్వరితగతిన పరిష్కారం

ఎస్పి మహేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో ప్రజలు వినతులు ద్వారా తెలిపే ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చట్ట పరిధిలో పూర్తిస్థాయిలో త్వరితగతిన పరిష్కారం చూపాలని ఎస్పి కె.వి మహేశ్వర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమంలో భాగంగా ఎస్పి ఫిర్యాదుదారుల నుంచి 68 అర్జీలను స్వీకరించి వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై ఎస్పి సానుకూలంగా స్పందించి సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు.

కూలి రేట్లు పెంచాలి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

ఎపి బేవరేజ్ కార్పొరేషన్ హమాలీలకు ఎగుమతి కూలి రేట్లు రూ.9కి పెంచాలని ఎపి బేవరేజ్ కార్పొరేషన్ హమాలీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి.కొండలరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఐఎంఎల్ డిపో లో సిఐటియు ఆధ్వర్యంలో టి.రామారావు అధ్యక్షతన హమాలీల సమావేశం నిర్వహించారు. ముందుగా సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలియజేస్తూ నివాళ్లర్పించారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎపి బేవరేజ్ కార్పొరేషన్ హమాలీలకు ఎగుమతి కూలి రేట్లు 2023 నవంబరు నుంచి పెంచలేదన్నారు. ప్రభుత్వ విధానాల ఫలితంగా నిత్యవసర వస్తువుల ధరలతో పాటు అన్ని ధరలు 200 శాతం పెరిగాయన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీలకు ప్రస్తుతం చెల్లిస్తున్న ఎగుమతి కూలి రేటు రూ.7.35 నుంచి తొమ్మిది రూపాయలకు పెంపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీలకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. హమాలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పి.ఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, హమాలీలందరికీ ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎపిబిసిఎల్ హమాలీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.బంగార్రాజు, స్థానిక నాయకులు బి.రాము, ఎన్.రమణ, జి.శ్రీనివాసరావు, పి.రామారావు, చిట్టిపుడు, మోహనరావు, గోవింద తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న వంట కార్మికులు

రాజకీయ వేధింపులు ఆపాలి

మందస: మధ్యాహ్న భోజన పథకంలో 20 ఏళ్లుగా వంట కార్మికులుగా పనిచేస్తున్నారని, వారిని వేధింపులకు గురిచేసి తొలగించడం అన్యాయమని సిఐటియు నాయకులు గణపతి అన్నారు. ఈ మేరకు ఎంఇఒలు ఎం.లక్ష్మణరావు, భాస్కరరావులను సోమవారం కలిసి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో జీవనం కష్టంగా ఉందని అన్నారు. స్కూల్ పిల్లలు తమ పిల్లలుగానే భావించి పని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారిపైనే రాజకీయ పెత్తనం సాగించాలని చూస్తున్నారని అన్నారు. ఇటీవల మండలంలోని బెల్లుపటియలో టిడిపి కార్యకర్తలు వంట కార్మికులు తొలగిపోవాలని వారిపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరినీ తొలగించడం సరికాదన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కె.కేశవరావు, యూనియన్ నాయకులు డి.జగదాంబ, కె.ప్రభావతి, కె.జ్యోతి, వి.లక్ష్మి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోవిందరావు

ఆమదాలవలస : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం లభిస్తుందని, దేశంలోని వివిధ రాష్ట్రాలతో పోలిస్తే ఎపి జనాభా రోజురోజుకీ తగ్గుముఖం పడుతుందని దీనివలన అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఆమదాలవలస, బూర్జ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒలు అనురాధ, గీత ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు ఏర్పాటు చేసిన వివిధ రకాల పౌష్టికాహార వంట పదార్థాల స్టాల్‌ను పరిశీలించి పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు గర్భిణీలకు నిర్వహించిన సామూహిక సీమంతం, చిన్నపిల్లల అన్నప్రాసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ శిశుసంక్షేమ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అధికారులు, నిత్యం మహిళలతో విధులు నిర్వహించే అంగన్వాడీ నిర్వాహకులు, ఆయాలు, ఐకెపి అధికారులు, డ్వాక్రా సంఘ ప్రతినిధులు జనాభా పెరిగే విధంగా దృష్టి సారించాలన్నారు. ఎంతోమంది మహిళలు, పిల్లలు రక్తహీనత వలన అనారోగ్యంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి వారికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం ఎన్నో పౌష్టికాహార పదార్థాలను అందిస్తుందని వాటిని అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీతా సాగర్, కూటమి నాయకులు పేడాడ సూరపు నాయుడు, నూక రాజు, బోర గోవిందరావు, శివ్వాల సూర్యనారాయణ, కణితి విజయలక్ష్మి భాయ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యంగా ఉంటుందని, తల్లి కూడా ఆరోగ్యంగా ఉండాలంటే పుట్టిన బిడ్డలకి పాలు తప్పనిసరిగా ఇవ్వాలని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఝాన్సీ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద సామూహిక అన్న ప్రాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ధనుంజయరావు, మాజీ ఎంపిపి డిజిఎం ఆనందరావు, మాజీ జెడ్‌పిటిసి గొర్లె లక్ష్మణరావు, కూటమి నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, వడ్డాది శ్రీనివాసరావు, ముక్కు ఆదినారాయణ, నారాయశెట్టి శ్రీనివాసరావు, కొప్పిశెట్టి లక్ష్మణ్ పాల్గొన్నారు.

మెళియాపుట్టి: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో అంగన్వాడీల ఆధ్వర్యాన సోమవారం నిర్వహించిన పౌష్టికాహార మహోత్సవంలో పాల్గొన్నారు. గర్భిణులకు, బాలింతలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను అరికట్ట వచ్చునని సూచించారు. పౌష్టికాహారంతో పాటు కూరగాయలనూ బాగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పడాల చంద్రకుమారి, సిడిపిఒ విమలరాణి, పాతపట్నం సూపర్‌వైజర్లు అనురాధ, సుజాత, మాజీ ఎంపిపి ఎస్.మోహనరావు, ఎ.రాజశేఖరరెడ్డి, ఆర్.వాసు, బమ్మిడి భాస్కరరావు, చంద్రశేఖర్, మోహనరావు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ భరత్ నాయక్

డి-పట్టాల క్రమబద్ధీకరణకు సర్వే

ఆర్‌డిఒ భరత్ నాయక్

పలాస: డి-పట్టాలను క్రమబద్ధీకరించేందుకు సర్వే చేస్తున్నామని ఆర్‌డిఒ భరత్ నాయక్ అన్నారు. ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులు తీసుకొచ్చిన రికార్డులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం 2003 ముందు ఇచ్చిన డీ పట్టాలను క్రమబద్ధీకరణ చేసేందుకు అవకాశం ఇచ్చిందని, అందులో భాగంగా డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులు తీసుకొచ్చిన రికార్డులను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఎటువంటి అవకతవకలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు

ఎచ్చెర్ల: రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ట్రిపుల్ ఐటి విద్యార్థులు 20 మంది జిల్లాస్థాయి యూత్ ఫెస్టివల్ మినిస్ట్రీ ఆఫ్ యూత్ సర్వీసెస్ ఆంధ్రప్రదేశ్ పోటీలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనపర్చి 20 బహుమతులు కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఉన్నత ప్రతిభ కనపర్చి జాతీయస్థాయిలో ఎదిగి మిగిలిన విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తద్వారా మంచి ఉన్నతమైన స్థాయికి చేరుకొని యూనివర్సిటీకి మంచి పేరు తీసుకుని రావాలన్నారు.

విద్యార్థులతో ట్రిపుల్ ఐటి డైరెక్టర్ బాలాజీ

కష్టపడితే బంగారు భవిష్యత్

ఎమ్మెల్యే గొండు శంకర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం: విద్యార్థి జీవితం అమూల్యమైనదని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సోమవారం ప్రభుత్వ మహిళా కళాశాలలో 'ఫ్రెషర్స్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా కళాశాల రెండుసార్లు 'ఏ' గ్రేడ్, అటానమస్ స్టేటస్ పొందిన గొప్ప కళాశాలని త్వరలో డీమ్డ్ యూనివర్సిటీ కూడా అవ్వాలన్నారు. జీవితంలో విద్యార్థి జీవితం అమూల్య మైనదని, ఇప్పుడు కష్టపడితేనే భవిష్యత్ బంగారుమయం అవుతుందని, విమర్శలకు కృంగిపోకూడదని, యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం యువతపై ఎక్కువ దృష్టి పెట్టిందన్నారు. తల్లిదండ్రుల కలలను తీర్చాల్సిన బాధ్యత పిల్లలదేనని, కష్టపడేతత్వం, అంకిత భావం, క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. స్టేట్ కమర్షియల్ టాక్సెస్ అసిస్టెంట్ కమిషనర్ గోలివి రాణి మోహన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆటిట్యూడ్, స్కిల్స్, నాలెడ్జ్ మొదలైన లక్షణాలను అలవర్చుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. మదర్ థెరీసా, సుధామూర్తి జీవితాలు మనకు స్ఫూర్తిదాయక మన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకర నారాయణ, అకడమిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్.కృష్ణారావు, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

వజ్రపుకొత్తూరు : వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ప్రజల నుంచి సమస్యలకు సంబంధించి వినతులు వచ్చినప్పుడు అధికారులు స్పందించి ఎప్పటికప్పుడు పరిష్కార దిశగా చొరవ చూపాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం సమస్యల పరిష్కార వేదికలో ఆమె పాల్గొని వినతులు స్వీకరించారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలును వారం రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంలో ప్రజల్లో కలిగినప్పుడే బాధితులు ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయడానికి ముందుకొస్తారని అన్నారు. సందర్భంగా మొత్తం 15 వినతులు వచ్చినట్లు అధికారులు చెప్పారు. ధర్మపురంలో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు ఉన్నాయని, వాటిని తొలగించాలని గ్రామస్తులు కోరారు. పల్లిసారథిలో పాఠశాలకు ఆట స్థలం ఆక్రమణకు గురైందని, వాటిని తొలగించాలని వినతి అందించారు. అండగల్ కొన్ని భూములకు రాకపోవడంతో క్రయవిక్రయాలు చేయలేక ఇబ్బందులు పడుతున్నామని, వాటిని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.బాల, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, డిటి వి.గిరిరాజు, టిడిపి నాయకులు సూరాడ మోహనరావు, దువ్వాడ హేంబాబుచౌదరి, కణితి సురేష్ పాల్గొన్నారు.

నరసన్నపేట: ప్రతి సోమవారమూ ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న మీ కోసం కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అధికారులను ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ-కోసం (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు ప్రజల నుంచి వచ్చిన వివిధ శాఖల సంబంధించిన అర్జీలను స్వయంగా స్వీకరించారు. సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలగ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

పోలాకి : వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

మూడేళ్లలో ఏం అభివృద్ధి చేశారు..?

టిడిపి వార్డు కౌన్సిలర్ సూర్యనారాయణ

ప్రజాశక్తి- పలాస

పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు కావస్తున్నా వార్డులో సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, మూడేళ్లలో వార్డులో ఏమి అభివృద్ధి చేశారని టిడిపి కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ ప్రశ్నించారు. పలాస మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన సోమవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడాది మాత్రమే పాలకవర్గం గడువు మిగిలి ఉందని, ఆ సమయంలోనైనా అభివృద్ధి పనులు చేయాలని గిరిబాబుకు సూచించారు. తన వార్డులో ఒక్క పనీ జరపలేదని, టెండర్లు పిలిచినా ఎందుకు చేయలేదని నిలదీశారు. పనులు చేయకపోవడంతో ప్రజలు తమను వార్డుల్లో నిలదీస్తున్నారని, వారికి ఏమి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. 29వ వార్డు కౌన్సిలర్ జోగ త్రివేణి మాట్లాడుతూ రెండేళ్ల నుంచి అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినా టెండర్లకు ఎందుకు పిలవడం లేదని, టిడిపి కౌన్సిలర్ల వార్డుల్లో పనులు చేయరా? అని ప్రశ్నించారు. కౌన్సిలర్ సనపల సింహాచలం మాట్లాడుతూ విద్యుత్ దీపాలు లేవని, వీధి కుక్కలు అధికమవుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఇంజనీరింగ్ అధికారులకు వీధి దీపాలు వేయాలని కోరినా స్పందన లేదని, ప్రస్తుతం చీకటిలో తన వార్డు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ దుర్గాశంకర్ పండా మాట్లాడుతూ గతేడాది రాధాకాంత స్వామి చెరువు బాగు చేయాలని తీర్మానంపై తన సొంత డబ్బులు వెచ్చించి చెరువులో పూడికలు తీయడంతో పాటు గట్టు శుభ్రం చేశామని తెలిపారు. కానీ, ఇంతవరకూ బిల్లులు చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ సమావేశంలో వైస్ ఛైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర బుజ్జి, కౌన్సిలర్లు డిక్కల ఆనంద్, డొక్కరి శంకర్, జ్యోతినాయక్, సవర సోమేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు, డిఇ కనకరాజు పాల్గొన్నారు.

సమస్యలపై ప్రశ్నిస్తున్న కౌన్సిలర్ సూర్యనారాయణ (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న గిరిబాబు)

వీధిదీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ

మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో వీధి దీపాలు నిర్వహణ సక్రమంగా లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని వైస్ ఛైర్‌పర్సన్లు భారతీ దివ్య, లాభాల స్వర్ణమణి, కౌన్సిలర్లు పత్రీ తవిటియ్య, కాళ్ల దిలీప్, లీలారాణిలు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన సోమవారం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు ప్రధానంగా వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని, కొన్ని ప్రాంతాల్లో 24 గంటలకూ వెలుగుతున్నాయని ఫిర్యాదు చేశారు. అధికార యంత్రాంగం వీధి దీపాల నిర్వహణలో సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ప్రధానంగా ఉపయోగపడే సయ్యద్‌ఖాన్ చెరువు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వార్డు కౌన్సిలర్ ప్రదీప్ కోరారు. గతంలో ఎప్పుడూ ఎండని చెరువు ఈసారి ఎండిపోయిందని అన్నారు. ఈ చెరువు దాదాపు ఐదు వార్డుల ప్రజలకు ఉపయోగ పడుతుందన్నారు. ఫకీరుపేటలో కొత్తగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని, అని స్కూల్ వద్ద, దుర్గాదేవి మండపం కూడలి వద్ద త్వరితగతిన నిర్మించాలని వైస్ ఛైర్‌పర్సన్ భారతీ దివ్య కోరారు. మెయిన్ రోడ్డులో కాలువులు పనుల పేరుతో తొలగించిన పలకలు తిరిగి ఏర్పాటు చేయకపోవడంపై వైస్ ఛైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి మండిపడ్డారు. పురుషోత్తంపురం బృందావన్ కాలనీకి విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు చొరవ తీసుకోవడంపై వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ కృతజ్ఞత తెలిపారు. ఆరు విద్యుత్ స్తంభాలతో పాటు మరో మూడు కూడా ఏర్పాటు చేస్తే మంచిదని సూచించారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ అప్పలస్వామి, కో-ఆప్షన్ సభ్యులు ప్రత్తి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

పంచాయతీ సమస్యలపై వినతి

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం మేఘవరం పంచాయతీలో పలు సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించాలని సర్పంచ్ పరపటి సునీతా శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ మేరకు జెడ్‌పిలో సోమవారం నిర్వహించిన మీకోసంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పంచాయతీలోని ఏడు గ్రామాల్లో శానిటేషన్, డ్రెయినేజీలు క్లీనింగ్, తాగునీరు అందివ్వడం, వీధి దీపాలు పునరుద్ధరించడం వంటి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో స్థానిక టిడిపి కార్యకర్తలు కార్యదర్శిని బెదిరించి ఆ పనులకు సంబంధించిన బిల్లులు నిలిపివేశారని అన్నారు. ఏ అర్హతా లేని టిడిపి కార్యకర్తల పేరున పంచాయతీ బిల్లులు పెట్టమనడం సర్పంచ్ అధికారాలను, హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. అలాగే నూతనంగా నిర్మించిన సచివాలయాల భవనాలు, మెట్లు, ఫ్లోరింగ్‌ను కొన్ని రోజులు క్రితం పనపాన వెంకట రెడ్డి, కుమారి తొలగించారని, దీనిపై పంచాయతీరాజ్ జెఇకి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు చేశారు.

సేవలే గుర్తింపునిస్తాయి

ప్రజాశక్తి- పొందూరు

నిజాయితీగా పనిచేసే అధికారికి సేవలే గుర్తింపునిస్తాయని ఎంఇఒ-2 పట్నాన రాజారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పదవీ విరమణ చేసిన ఎంఇఒ-1 పి.వి.రామరాజుకు ఎంఆర్‌సి సిబ్బంది చేపట్టిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. పదవీ విరమణ చేసిన ఎంఇఒ-1 రామరాజు మాట్లాడుతూ తన విధి నిర్వహణలో ఎంఆర్‌సి సిబ్బంది అందించిన సహాయ సహకారాలను మర్చిపోలేనన్నారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కో -ఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సిఆర్‌పిలు, పిటిఐలు పాల్గొన్నారు.


రామరాజును సన్మానిస్తున్న సిబ్బంది

మంచి అలవాట్లతో ఆరోగ్యం పదిలం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

మంచి అలవాట్లుతో ఆరోగ్యం పదిలమని లైన్స్‌క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు డా. బొడ్డేపల్లి సురేష్ అన్నారు. స్థానిక అక్షర పాఠశాలలో బాల్య కేన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ కార్యదర్శి, ప్రముఖ వైద్యులు డా.పైడి.సింధూర మాట్లాడుతూ బాల్యంలో కేన్సర్ రావటం దురదృష్టకరమని, పెద్దల శరీరంలో కేన్సర్ లక్షణాలను గమనించవచ్చుని, పెద్దవారితో పోలిస్తే పిల్లల్లో కేన్సర్‌ను గుర్తించడం చాలా కష్టమన్నారు. 5-10 ఏళ్లలోపు చిన్నారులకు కేన్సర్లు వారసత్వంగా లేదా జన్యుపరమైన కారణాలతో సంభవిస్తాయన్నారు. వీలైనంత వరకు ఆరుబయట లభించే ఆహార పదార్థాలను దూరం పెట్టాలని, ప్రతిరోజూ వ్యాయామానికి కొంతసమయం కేటాయించాలన్నారు. పాఠశాలలో నిర్వహించిన పీస్ పోస్టర్ కాంటెస్ట్‌లో ఉత్తమ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ సెంట్రల్ డిసి బాడాన దేవభూషణరావు, సభ్యులు టెక్కం రామ్ గోపాల్, శిల్లా మణి, ఈశ్వరరావు, చరణ్, పాఠశాల ఛైర్మన్ మైలపల్లి సూరిబాబు, కరస్పాండెంట్ హరిత, డైరెక్టర్ పవన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డాక్టర్ సింధూర

ఇంటి వద్ద విచారణ చేస్తున్న పోలీసులు
మృతి చెందిన వరహాలు (ఇన్‌సెట్‌లో)

వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి- పొందూరు

మండలం లోలుగులో ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని జడ్డు వరహాలు (93) వృద్ధురాలు మృతి చెందినట్లు సోమవారం ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. మృతురాలు కొంతకాలంగా నడవలేని స్థితి కారణంగా మంచం పట్టింది. వృద్ధురాలికి చుట్టకాల్చే అలవాటు ఉండడంతో ఎప్పటిలాగే ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చుట్ట కాల్చి పూర్తిగా ఆపకుండా మంచం పక్కన పెట్టగా ఫ్యాన్ గాలికి అగ్గిరాజుకుని బట్టలకు అంటుకుంది. దీంతో ఇంట్లో నుంచి పొగలు రావడం సమీపంలో ఉన్నవారు గుర్తించి వెళ్లేసరికి వృద్ధురాలికి మంటలు అంటుకోవడంతో వాటిని ఆర్పి చికిత్స కొరకు శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నివాళ్లర్పిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకుడు మృతి

కోటబొమ్మాళి: మండలంలో కస్తురిపాడుకు టిడిపి నాయకులు సనపల కూర్మనాయకులు కుమారుడు, టిడిపి యువ నాయకులు సనపల శివకుమార్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. శివకుమార్ అంత్యక్రియలలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు హరివరప్రసాద్, మాజీ ఎంపిపిలు వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ, టిడిపి నాయకులు శిమ్మ లక్ష్మణరావు, పట్ట సింహాచలం, పైల తవిటయ్య, పల్లి రాంబాబు పాల్గొన్నారు.

కొత్తూరు : పట్టుబడిన ఇసుక లారీలు

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని నాగావళి నది పరివాహక ప్రాంతమైన దూసి గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న అక్రమ ఇసుక తవ్వకాలపై పోలీసులు కొరడా ఝుళిపించారు. ఆదివారం రాత్రి దూసి వద్ద నాగావళి నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ కె.వెంకటేష్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వివిధ గ్రామాలకు చెందిన ఏడు ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణాకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సోమవారం ఏడు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక లారీలు పట్టివేత

కొత్తూరు : మండలంలోని మెట్టూరు వద్ద ఆదివారం రాత్రి స్థానికులు బత్తిలి నుంచి శ్రీకాకుళం వైపు అక్రమంగా తరలిస్తున్న ఆరు ఇసుక లారీలను పోలీసులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అలాగే ఒడిశా రాష్ట్రం పెనగోడ ఇసుక ర్యాంపు నుంచి విశాఖపట్నానికి తరలిస్తున్నట్లు డ్రైవర్లు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే శాంతి

కక్షసాధింపు ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, అన్యాయాలు, అక్రమాలు ఆకృత్యాలు, అరాచకాలతో టిడిపి కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆరోపించారు. మండలంలోని ప్రహరాజపాలెం సమీపంలోని వైఎస్ఆర్, జగనన్న కాలనీ పేర్లను కక్షపూరితంగా తొలగించడమే దీనికి నిదర్శనమన్నారు. తొలగింపు ఆనవాళ్లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న పేరును చూసి కూటమి ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుందని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో జగనన్న పేరుతో ఉచితంగా 337 ఇళ్లను నిర్మించిందన్నారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీ

పలాస: కాశీబుగ్గ కేటి రోడ్డు ఇందిరానగర్ రోడ్డులను విజిలెన్స్ అధికారుల బృందం సోమవారం మధ్యాహ్నం పరిశీలించింది. ఎంపిక చేసిన ప్రాంతాల్లో పిట్లను తవ్వి రోడ్లకు వినియోగించిన సామగ్రి తరలించారు. దీన్ని ఎయు ల్యాబ్‌కు పంపించి అందులోని మిశ్రమం, నిబంధనలకు మేరకు వినియోగించారా? లేదా? అనే అంశాలు పరిశీలిస్తారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటిలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన పనులపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు అందడంతో వారు దీనిపై వరుసగా తనిఖీలు చేస్తున్నారు. ఫిర్యాదుల మేరకు రహదారులు, ప్రయివేటు భవనాలను పరిశీలిస్తున్నారు.

నాణ్యతను పరిశీలిస్తున్న బృందం

శంకర్‌ను సన్మానిస్తున్న ఛాంబర్ సభ్యులు

సర్పంచ్‌లకు పూర్వ వైభవం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

కూటమి ప్రభుత్వంతోనే సర్పంచ్‌లకు పూర్వ వైభవం వచ్చిందని ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.వి.రాజేంద్రప్రసాద్ అన్నారు. నగరంలోని ఆనందమయి ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే గొండు శంకర్ సన్మాన కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శ్రీకాకుళం ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడుగా ఉంటూ శాసన సభ్యునిగా విజయం సాధించిన గొండు శంకర్ ఛాంబర్‌లో ఉండడం గర్వకారణమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉపాధి హామీ పథకం కింద రూ.4,500 కోట్లు మంజూరైందన్నారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ తాను ఎప్పటికీ పంచాయతీరాజ్ ఛాంబర్ కుటుంబ సభ్యుడిని తెలిపారు. పంచాయతీరాజ్ ఛాంబర్ ఎంతో ప్రతిష్టమైనదని, దీని ద్వారా భవిష్యత్‌లో ఎందరో నాయకులు తీర్చిదిద్దబడతారన్నారు. కార్యక్రమంలో మార్కుఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి, వానపల్లి ముత్యాలరావు, చింతకాయల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి- కొత్తూరు

పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులకు స్వీకరిస్తున్నామని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, వయోవృద్ధులు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు, న్యాయ విద్యార్థులు, సేవా దృకృతం కలిగిన వారు, మైత్రి సంఘ సభ్యులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, వైద్యులు అర్హులని అన్నారు. అభ్యర్థులు కనీస విద్యార్హత పది, మెట్రిక్యులేషన్ అన్నారు. కొత్తూరు, హిరమండలం భామిని మండలాల్లో నివాసితులైన ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు రెండు పాస్‌సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్‌లను మండల న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయానికి అందజేయాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబరు 5లోగా అందజేయాలన్నాఉ. వీరికి జీతభత్యాలు చెల్లించమని స్పష్టం చేశారు.

బాబును సత్కరిస్తున్న కరస్పాండెంట్ చౌదరి

పర్యాటక విద్యతో ఉపాధి

ప్రజాశక్తి- ఆమదాలవలస

పర్యాటక విద్య అధ్యయనం ద్వారా విద్యార్థులకు భవిష్యత్‌లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు అన్నారు. సోమవారం పట్టణంలోని అశోక స్కూల్‌లో విద్యార్థులతో పర్యాటక క్లబ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటించారు. పట్టణానికి చెందిన చిక్కోలు సేవా సంఘం గౌరవాధ్యక్షులు ధార్మిక సేవకులు గుడ్ల అప్పల నరసింహులు (బాబు)కు ఇటీవల గౌరవ డాక్టరేట్ లభించిన సందర్భంగా ఆయనకు సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వి.టి.చౌదరి, శారద రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మందపల్లి రామకృష్ణారావు, ఉపాధ్యాయులు జి.మహేష్ దేవ్, అప్పల నాయుడు, శిరీష, ఎల్.లక్ష్మణరావు, జి.శారద, జి.శరత్, కీర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ అప్పలస్వామి

పంటకోత ప్రయోగాలతో ప్రయోజనాలు

ప్రజాశక్తి- సోంపేట

పంటకోత ప్రయోగాలతో బహుళ ప్రయోజనాలు కలుగుతాయని తహశీల్దార్ బి.అప్పలస్వామి అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం పెంటకోత ప్రయోగాలపై రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రాథమిక కార్యకర్తలకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటల బీమా, ధాన్యం కొనుగోలు వంటి సదుపాయాలు పంటకోత ప్రయోగాల ఆధారంగానే లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణ, మండల ఎఒ నరసింహమూర్తి, గణాంక అధికారి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

రణస్థలం రూరల్ : ర్యాలీలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి- పోలాకి

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. స్వేచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మబగాంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి మానవహారంలో పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.సురేష్‌కుమార్, ఎంపిడిఒ సూర్యప్రకాష్, ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణన్, మల్లేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు సోమవారం జ్ఞాన భారతి విద్యా సంస్థలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఎడ్యుకేషనల్ ట్రస్టు సెక్రెటరీ, ఇసిఒ జోహార్‌ఖాన్ ఆధ్వర్యాన మైదానంలో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ.బి.పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, అదనపు పరిపాలనా అధికారిని సయ్యద్ సుల్తానా, ట్రాన్స్‌పోర్టు మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాష్ పండా, రాము పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : స్వచ్ఛతా హీ సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని నువ్వలరేవు పంచాయతీ కార్యదర్శి ఆదిల్షా, సర్పంచ్ ప్రతినిధి మువ్వల ఎర్రా పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

రణస్థలం రూరల్: పరిశుభ్రతతోనే పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు ప్రతిఒక్కరూ స్వచ్ఛభారత్ స్వచ్ఛతా హీ సేవ చేపట్టాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు సోమవారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో 14వ ఆంధ్ర ఎన్‌సిసి బెటాలియన్ ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎన్‌సిసి విద్యార్థులు గౌరవ వందనాన్ని అందజేశారు. అనంతరం రామతీర్థం కూడలి నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి రోడ్లు పక్కన ఉన్న చెత్తను చీపురుతో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత ఎంతో అవసరమని, గ్రామాల్లో వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోడ్లపై వ్యర్థాలు వేయరాదన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ తేజబాబు, ఎంపిడిఒ ధనుంజయరావు, ఎంఇఒ అజ్జాడ త్రినాధరావు, అధికారులు, ఎన్ఇఆర్ స్కూల్ ప్రెసిడెంట్ రామకృష్ణ, కూటమి నాయకులు పిసిని జగన్నాథం, డిజిఎం ఆనందరావు, ఆకుల రవి, శ్రీనివాసరావు, కామేశ్వరరావు, బాబురావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

పోలాకి : ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రమణమూర్తి

డ్వాక్రా బజార్ల ప్రారంభం

ఆమదాలవలస : స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన డ్వాక్రా బజార్‌ను ఎమ్మెల్యే రవికుమార్ ప్రారంభించారు. డ్వాక్రా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొంది నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి సరసమైన ధరలకు విక్రయించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. సంఘాలు తయారుచేసిన వస్తువులు ఆహార ఉత్పత్తులకు మంచి ఆదరణ ఉందన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా డ్వాక్రా ఉత్పత్తులను అమ్ముకునే వెసులుబాటు ఉందన్నారు. స్టాల్స్ ఏర్పాటు చేసిన డ్వాక్రా మహిళల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి మహిళా నాయకులు కణితి విజయలక్ష్మి భాయ్, మాజీ కౌన్సిలర్ గుడ్ల రాజ్యలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షుడు నూక రాజు, నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బొడ్డేపల్లి గౌరీపతిరావు, యాదవ సంఘం నాయకుడు నాగళ్ల మురళీధర్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రోత్సహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. పట్టణంలో సూపర్ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ ప్రదర్శనను సోమవారం ప్రారంభించారు. మున్సిపాలిటీలోని పలు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కాళ్ల దిలీప్, అసి లీలారాణి, టిడిపి నాయకులు కాళ్ల జీవదేవ్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు, మెప్మా అధికారులు బి.బోరబాస్కర్, సంతోష్, బి.విజయకుమార్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

సంతబొమ్మాళి : అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన జరగబోయే రాష్ట్రస్థాయి అండర్-17 కబడ్డీ పోటీల్లో పాల్గొనే శ్రీకాకుళం జిల్లా జట్టుకు బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పరపటి ప్రేమ్‌చంద్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యా యులు పి.రామతెలిపారు. అత్యుత్తమ శిక్షణ నిచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి.తిరుపతిరావును, ఎం.సాయిని అభినందించారు.

వర్షిణి...

పలాస : మండలంలోని రంగోయి ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న డొక్కరి వర్షిణి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఇటీవల జిల్లాలో జరిగిన అండర్-14 బాలిక విభాగంలో కబడ్డీ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. దీంతో గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, ప్రతినిధి సూర్య స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ బద్రి వాణి, యూత్ అధ్యక్షులు హేమారావు దేవరకొండ షణ్ముఖరావు, అప్పలస్వామి కృష్ణారావు, ప్రధానోపాధ్యాయుడు హేమారావు, పీడీ లక్ష్మణరావు, పిఇటి ప్రేయంచంద్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

బేస్‌బాల్ పోటీలకు...

పొందూరు: శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన మండలంలోని లోలుగు కెజిబివి విద్యార్థినులు ఇద్దరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆర్.సౌమ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.రూపవతి తెలిపారు. బేస్‌బాల్ అండర్-19 విభాగంలో విద్యార్థినులు టి.సంతు, ఎస్.కల్పన ఎంపికయ్యారని పేర్కొన్నారు. అక్టోబర్ 2న ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను ప్రిన్సిపాల్ సౌమ్య, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

పొందూరు : ఎంపికైన కెజిబివి విద్యార్థినులు

టెక్కలి రూరల్ : ఎంపికైన విద్యార్థులు

టెక్కలి రూరల్: జిల్లాస్థాయిలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ పోటీల్లో పోలవరం విద్యార్థులు తమదైన ప్రతిభ కనబరిచి వివిధ క్రీడాంశాల్లో ఎంపికయ్యారని పోలవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియమ్స్ సోమవారం తెలిపారు. రగ్బీ పోటీలో కె.కావ్య, కె.శిరీష, జి.జస్వంత్, జి.భాస్కర్, కె.అభిషేక్, ఎ.వరుణ్, నెట్‌బాల్ పోటీలో బి.నవదీప్, ఎస్.కిషోర్, జి.సంతోష్, ఎన్.ప్రవీణ్, ఎం.గురుప్రసాద్, కాజల్ సాహు, రోప్ స్కిప్పింగ్ పోటీలో వి.కిరణ్, జూడో పోటీలో కె.కిరణ్, ఎం.నవీన్, జి.భాస్కర్, జి.జస్వంత్, ఎస్.కిషక్షర్, కె.కావ్య, జి.ప్రమీత ఎంపికయ్యారని అన్నారు. వీరంతా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీలో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు జగదీశ్వరరావు తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

రస్తాలో ఇచ్చిన పట్టాను రద్దు చేయాలి

ఎమ్మెల్యే రవికుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న పట్టణవాసులు

ప్రజాశక్తి- పొందూరు

మేజరు పంచాయతీ సర్వేనెంబర్ 122, 123లో రస్తాలో ఇచ్చిన పట్టాను రద్దు చేయాలని సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌లో పార్వతి నగర్ కాలనీవాసులు, దేవాంగుల వీధివాసులు, రైతులు ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను ఆమదాలవలస పార్టీ కార్యాలయంలో కలిసి పట్టాపై వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో ఎమ్మెల్యే తహశీల్దార్‌కు లిఖిత పూర్వకంగా ఆదేశాలు చేశారు. పార్వతీనగర్ కాలనీవాసులు రాకపోకలు సాగించేందుకు ఈ రస్తా ఎంతగానో వినియోగపడుతుందని, రైతులు పొలాలకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతిలో పేర్కొన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్, ఇఒలకు స్థానికులు వినతి పత్రం అందజేశారు.

పవన్ కళ్యాణ్‌పై విమర్శలు సరికాదు

పూర్ణచంద్రరావు

పలాస : టిటిడి లడ్డూలో కల్తీ జరిగిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ప్రాయశ్చిత దీక్ష చేపట్టారని, దీనిపై మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు పవన్‌పై వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ మాజీ చైర్మన్, జనసేన నాయకులు కోత పూర్ణచంద్రరావు అన్నారు. ఈ మేరకు కాశీబుగ్గలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. వైసిపి అధిష్టానం మెప్పుకోసం అప్పలరాజు ప్రాకులాడుతున్నారని విమర్శించారు. రాజకీయంగా విమర్శలు చేయాలే తప్ప వ్యక్తిగతంగా విమర్శలు తగదని సూచించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సేవాభావంతో మెలగాలి

పలాస : విద్యార్థులు సేవాభావంతో మెలగాలని పలాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి అన్నారు. డిగ్రీ కళాశాల నుంచి జీడి పండు బొమ్మ వరకు ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

సభాస్థలి పరిశీలన

పాతపట్నం : ఈ నెల 2న పాతపట్నంలో కేంద్ర పౌర విమానాయశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రానున్నారు. ఈ మేరకు ఆల్ ఆంధ్రా రోడ్డు కూడలి వద్ద ఉన్న ప్రభుత్వ బాలురు డిగ్రీ కళాశాల సమీపంలో ప్రధానమంత్రి జన్మాన్ హాస్టల్ భవన నిర్మాణ సభాస్థలిని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సోమవారం పరిశీలించారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

రూ.పది వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలోని తిప్పనపుట్టుగకు చెందిన లింగరాజు దళాయి, ఆయన భార్య కిడ్నీ వ్యాధితో నాలుగేళ్లుగా బాధపతున్నారు. దీంతో వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కాశీమాత సేవాసమితి సంస్థ రూ.పది వేలు ఆర్థికసాయం సోమవారం అందజేసింది. దాతలు ముందుకొచ్చి ఆర్థికసాయం అందజేయాలని కోరారు.

పరామర్శిస్తున్న తిలక్

తిలక్ పరామర్శ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి మాజీ ఎంపిపి తిర్లంగి జానకి రామయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గం సమన్వయకర్త పేరాడ తిలక్ సోమవారం ఆయనను పరామర్శించారు. అనారోగానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు పిఎసిఎస్ అధ్యక్షులు సత్తారు సత్యం ఉన్నారు.